సదరమ్ శిబిరాలు నిర్వహించే తేదీల వివరాలు

విద్యానగర్, జనవరి 30: కరీంనగర్ జిల్లా ప్రభుత్వ దవాఖానలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో నిర్వహించే సదరం శిబిరాల వివరాలను దవాఖా సూపరింటెండెంట్ వీరారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 6, మార్చి 4న ఆర్థో, ఫిబ్రవరి 13, మార్చి 12న మానసిక, ఫిబ్రవరి 20, మార్చి 19న నేత్ర, ఫిబ్రవరి 26, మార్చి 26న చెవికి సంబంధించి వైకల్య నిర్ధారణ పరీక్షలు చేస్తారని వెల్లడించారు. ఫిబ్రవరి 2న ఉదయం 11.30 గంటలకు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆర్టీసీ సిబ్బందికి సత్కారం

తెలంగాణచౌక్, జనవరి 30: టీఎస్ ఆర్టీసీ డిపో-2లో డిసెంబర్ నెలలో ఉత్తమ సేవలందించిన డ్రైవర్లు, కండక్టర్లకు ప్రగతి రథచక్రం బహుమతులను డిపో-2 మేనేజర్ మల్లయ్య అందజేశారు. అసిస్టెంట్ మేనేజర్ పీవీలక్ష్మి, తిరుపతి, కమల, సెక్యూరిటీ కానిస్టేబుల్ డీఎం రెడ్డి ఉన్నారు.

నిందితుడికి ఐదేళ్ల జైలు

కోర్టుచౌరస్తా, జనవరి 30: బాలికపై లైంగిక దాడికి యత్నించిన కేసులో నిందితుడు తాళ్లపల్లి శంకరయ్యకు ఐదేళ్ల జైలు, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ కరీంనగర్ రెండో ప్రత్యేక పోక్సో కోర్టు ఇన్‌చార్జి న్యాయమూర్తి శ్రీవాణి మంగళవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. చొప్పదండికి చెందిన భార్యాభర్తలు కూలి పని చేస్తూ జీవిస్తున్నారు. వారికి కూతురు, కొడుకు ఉన్నారు. 2020 జూలై 15న ఉదయం భార్యాభర్తలు కూలి పనికి వెళ్లగా ఇద్దరు పిల్లలు ఇంటి వద్దనే ఉన్నారు. వీరి ఇంటి పక్కన ఉండే తాళ్లపల్లి శంకరయ్య మధ్యాహ్నం బాలిక(9)ను తన ఇంట్లోకి తీసుకెళ్లి ఆమెపై లైంగిక దాడికి యత్నించాడు. ఆ సమయంలో బాలిక తమ్ముడు వచ్చి అరవడంతో ఆమెను వదిలి శంకరయ్య పారిపోయాడు. ఈ ఘటనపై బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు అప్పటి చొప్పదండి ఎస్ఐ వంశీకృష్ణ శంకరయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. ఈ కేసులో సాక్షులను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆరెల్లి రాములు కోర్టులో ప్రవేశపెట్టి వాదించారు. కాగా సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడు శంకరయ్యకు ఐదేళ్ల జైలు, రూ. వెయ్యి జరిమానా విధించారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన పెంచుకోవాలి

ఈవీఎం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్

కార్పొరేషన్, జనవరి 30: ఓటు హక్కు వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ సూచించారు. నగరపాలక సంస్థలో ఓటు హక్కుపై అవగాహన కోసం ఏర్పాటు చేసిన ఈవీఎం కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ రమేశ్, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ స్వరూపారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం

కరీంనగర్ రూరల్, జనవరి 30: గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ పేర్కొన్నారు. కరీంనగర్ రూరల్ మండలం తాహెర్ కొండాపూర్ గ్రామాన్ని మంగళవారం యూనిసెఫ్ బృందం సభ్యులు సందర్శించారు. గ్రామంలో పరిసరాలు, సెగ్రిగేషన్ షెడ్డు, గ్రామ పంచాయతీ, గ్రామస్తుల జీవన విధానం అడిగి తెలుసుకున్నారు. అనంతరం కరీంనగర్‌లోని ఓ హోటల్‌లో 'పారిశుధ్య కార్మికుల భద్రత, రక్షణ, గౌరవం పేరిట కొత్రుం భీం, ఆసిఫాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

- **అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్**

జిల్లాల ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, స్వచ్ఛభారత్ ప్రతినిధులకు వర్క్‌షాపు నిర్వహించారు. ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ హాజరై మాట్లాడారు. అధికారులు పారిశుధ్య కార్మికులతో మర్యాదగా ఉంటూ, వారికి రక్షణ కవచాలు, ప్రమాద బీమా సౌకర్యం, ఆరోగ్య పరీక్షలు నిరంతరం ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి, యూనిసెఫ్ రాష్ట్ర కన్సల్టెంట్ ఫణీంద్ర కుమార్, డీఆర్డీవో శ్రీలత, జడ్పీ సీఈవో పవన్‌కుమార్, వీణవంక ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్‌బీఎం రమేశ్, వేణు, రాఘువులు, హరిణి, సురేశ్, ప్రేమ్, రవీందర్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తాం

తిమ్మాపూర్: మన్నెంపల్లిలో నర్సరీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

శంకరపట్నం/ తిమ్మాపూర్, జనవరి 30: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవనం ప్రారంభించారు. మొలంగూర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. హైస్కూల్‌లో ప్రయోగశాలను ప్రారంభించారు. తిమ్మాపూర్ మండల కేంద్రంతో పాటు మన్నెంపల్లి, జూగుండ్ల గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనతో పాటు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఆరు గ్యారంటీలు తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఎన్నికల్లో

- **ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

తనకు అత్యధిక మెజారిటీ అందించిన తాడికల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ కాలం ముగుస్తున్న సర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో శంకరపట్నం తహసీల్దార్ అనుపమ, ఎంపీడీవో శ్రీవాణి, డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు, వైద్యాధికారి శ్యాంప్రసాద్, సర్పంచులు కీసర సుజాత, మోరె అనూష, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, తిమ్మాపూర్‌లో సర్పంచులు దుండ్ర నీలమ్మారాజయ్య, మేడి అంజయ్య, ఎంపీటీసీ మమత, కనకయ్య, నాయకులు మొరపల్లి రమణారెడ్డి, ఎస్ఎల్ గౌడ్, పొన్నం అనిల్ గౌడ్, పోలు రమేశ్, రాము, నాయకులు పాల్గొన్నారు.

విద్యతో అసమానతలు దూరం

శంకరపట్నం/ చిగురుమామిడి/ గన్నేరువరం, జనవరి 30: విద్యతో అసమానతలు దూరమవుతాయని శంకరపట్నం తహసీల్దార్ అనుపమ పేర్కొన్నారు. మంగళవారం అంబాల్‌పూర్‌లో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని గ్రామస్తులను కోరారు. చదువుతోనే సమానత్వం సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, వైస్ ఎంపీపీ పులికోట రమేశ్, సర్పంచులు ముంజ వసంత, దాసారపు భద్రయ్య, ఎంపీవో బషీరుద్దీన్, గిర్దావర్ లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవి, గ్రామ స్థాయి అధికారులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవానికి ఎంపీపీ కొత్త వినీతా శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో నర్సయ్య హాజరై మాట్లాడారు. నేటి యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని, విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో సర్పంచ్ అందె స్వరూప, ఎంపీటీసీ అందె స్వప్న, పంచాయతీ కార్యదర్శి ఇనుగాల వెంకటరమణారెడ్డి, ఆర్ఐ శైలజ, ఏఈవో గణేశ్, హెచ్ఎం జయప్రద, వార్డు సభ్యులు సుధగోని శ్రీనివాస్, యశోద, శ్యామల, మౌనిక, నాయకులు అందె స్వామి, అందే పరశురాములు పాల్గొన్నారు. గన్నేరువరం మండలం గోపాల్‌పూర్‌లో నిర్వహించిన సివిల్ రైట్స్ డేలో జూనియర్ అసిస్టెంట్ చంద్రారెడ్డి, పోలీసులు, సర్పంచ్ నగేశ్, పాలకవర్గం పాల్గొన్నారు.

శంకరపట్నం: అంబాల్‌పూర్‌లో మాట్లాడుతున్న తహసీల్దార్ అనుపమ

'గాంధీజీ'కి ఘన నివాళి

జమ్మికుంట/ తిమ్మాపూర్ రూరల్/ చిగురుమామిడి, జనవరి 30: జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం జమ్మికుంటలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌక్ వద్ద నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ సేవలను కొనియాడారు. కార్యక్రమాల్లో వాసవీ క్లబ్ అధ్యక్షుడు లెంకలపెల్లి శరత్‌కుమార్, నాయకులు భాస్కర్, రాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించగా, ఆ పార్టీ గ్రామాధ్యక్షుడు తుమ్మల శ్రీనివాస్ నాయి, ప్రధాన కార్యదర్శి రావుల శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు పాల్గొన్నారు. చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి ఎంపీపీ కొత్త వినీత, ఎంపీడీవో నర్సయ్య, తహసీల్దార్ ఇప్ప నరేందర్, సర్పంచ్ అందె స్వరూప, ఎంపీటీసీ అందె స్వప్న పూలమాలవేసి నివాళులర్పించారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని డార్విన్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్ముడి పాత్రను ప్రిన్సిపాల్ సమ్మిరెడ్డి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

హుజూరాబాద్‌టౌన్, జనవరి 30: ఏడాది నుంచి 19 సంవత్సరాల్లోపు బాల బాలికల్లో నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్ర ఇవ్వాలని చెల్పూర్ వైద్యాధికారి డాక్టర్ మధు తెలిపారు. ఫిబ్రవరిలో చేపట్టనున్న ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంపై మంగళవారం పట్టణంలోని అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యాధికారితో పాటు శిక్షకురాలు రేష్మ మాట్లాడారు. పిల్లల్లో నులిపురుగులతో వచ్చే సమస్యలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క జాతర ఏర్పాట్ల పరిశీలన

సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద కొబ్బరికాయ కొడుతున్న ఈఈ అంజన్‌రావు

శంకరపట్నం, జనవరి 30: ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు కేశవపట్నంలో సమ్మక్క-సారలమ్మ జాతర జరుగనుండగా ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ అంజన్‌రావు మంగళవారం జాతర ప్రదేశంలో ఏర్పాట్లను పరిశీలించారు. గద్దెలను సందర్శించి, కొబ్బరికాయ కొట్టి మొక్కు చెల్లించారు. అనంతరం మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తాగునీరు, పారిశుధ్యం, టాయిలెట్లు, తదితర ఏర్పాట్లు చేయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మొగిలి, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, జాతర కమిటీ సభ్యులు, బొజ్జ రవి, పార్థసారథి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428-All

LOST DOCUMENT
పొల్సాని తిరుపతిరావు S/o. గోపాల్‌రావు, H.No. 2-50, గ్రా॥ నగరం, మం॥ జమ్మికుంట నుండి జమ్మికుంట పట్టణానికి వస్తుండగా మార్గమధ్యలో డాక్యుమెంట్ నెం. 2488/2011 గల ఒరిజినల్ కాపీ పడిపోయినది. దొరికిన వారు సంప్ర॥ 87906 00055

CHANGE OF NAME
★ I, GORITYALA SRIVANI, W/o. Venkata Kishan, R/o. 8-3-308/A/1, Ramchandrapur Colony, Karimnagar, TS. Changed My Name as GORITYALA SREEVANI, W/o. Venkata Kishan.
NT-319680

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి అక్షరానికి 50/- మాత్రమే
3+1 ఫ్రీ ఆఫర్
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని వినతి

కార్పొరేషన్, జనవరి 30: కరీంనగర్‌లోని 19వ డివిజన్ పరిధిలో గల సర్వే నంబర్ 133లో అక్రమంగా చేపడుతున్న రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం మున్సిపల్ అడిషనల్ కమిషనర్ స్వరూపారాణికి బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. నగరపాలక సంస్థ నుంచి అనుమతులు లేకుండానే ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడుతున్నారని విన్నవించారు. ఇందుకు సహకరిస్తున్న నగరపాలక సంస్థ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

కార్పొరేషన్, జనవరి 30: పొదుపు సంఘాల మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని 3వ డివిజన్ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ సూచించారు. స్థానిక కిసాన్ నగర్‌లో అమ్మ భగవాన్ సమాఖ్య మహిళా (పట్టణ) పరస్పర సహాయ సహకార పరపతి పొదుపు సంఘ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సభ్యులంతా ఐక్యంగా ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో కార్పొరేటర్ ఎడ్ల సరిత, ఆర్పీ లత, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాలసదన్ సందర్శన

కలెక్టరేట్, జనవరి 30: నగరంలోని బాలసదనాన్ని బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ ధనలక్ష్మి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా భవనంలోని పలు గదులను పరిశీలించారు. పురాతన గదుల్లో పలుచోట్ల పెచ్చులూడగా గమనించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, భవనానికి మరమ్మతులు చేయించాలని కలెక్టర్‌కు విన్నవించనున్నట్లు తెలిపారు. ఇక్కడ బాలల సంక్షేమ సమితి సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఉన్నారు.

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

కరీంనగర్‌రూరల్: చెర్లభూత్కూర్‌లో వరిని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

చిగురుమామిడి/కరీంనగర్ రూరల్, జనవరి 30: చిగురుమామిడి, కరీంనగర్ రూరల్ మండలం చెర్లభూత్కూర్, నగునూర్‌లో ఏరువాక కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వరి పంట క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త ఎం రాజేంద్ర ప్రసాద్ పంటలను పరిశీలించారు. వరిలో ప్రధానంగా మొగి పురుగు, సల్ఫైట్ దుష్ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించారు. మొగి పురుగు లక్షణాలు, నివారణ చర్యల గురించి వివరించారు. కార్యక్రమాల్లో డాక్టర్ శ్రావణి, ఏవోలు రంజిత్ కుమార్, సత్యం, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

3న ప్రభుత్వ కళాశాలలో జాబ్ మేళా

హుజూరాబాద్‌టౌన్, జనవరి 30: హుజూరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వచ్చే నెల 3న జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు కళాశాల నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, డెలివెరీ, యెస్ బ్యాంక్ ప్రతినిధులు హాజరై, అర్హులను తమ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపిక చేసుకుంటారని పేర్కొన్నారు. ఇతర కళాశాలల్లో డిగ్రీ ఉత్తీర్ణులైన వారు సైతం సెలక్షన్స్‌కు హాజరుకావాలని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ బయోడేటా, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు, ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణత సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్.. అన్నీ రెండు జతల జిరాక్స్ కాపీలతో శనివారం ఉదయం 10.30 గంటలకు కళాశాలలో హాజరుకావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్లు 94400 20690, 76749 15262, 81067 64653లో సంప్రదించవచ్చని తెలిపారు.

అత్యంత జనాదరణ పొందిన క్రీడ రగ్బీ

రగ్బీ అసోసియేషన్ జిల్లా నాయకులతో క్రీడాకారులు

శంకరపట్నం, జనవరి 30: ప్రపంచ దేశాల్లో అత్యంత జనాదరణ పొందిన క్రీడ రగ్బీ అని రగ్బీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిరంజీవాచారి పేర్కొన్నారు. మంగళవారం తాడికల్ తెలంగాణ క్రీడా ప్రాంగణంలో జిల్లా స్థాయి అండర్-14 బాల బాలికల రగ్బీ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల్లో ప్రపంచ వ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న క్రీడల్లో రగ్బీ ఒకటని తెలిపారు. ఈ సందర్భంగా వీణవంక, హుజూరాబాద్, మానకొండూర్, కరీంనగర్, శంకరపట్నం మండలాలకు చెందిన దాదాపు 150 మంది క్రీడాకారులు ఎంపిక పోటీలకు హాజరైనట్లు రగ్బీ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ కొరిమి సంతోష్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు నిరంజన్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కోడూరి సాయి రాహుల్, పీఈటీలు సుమన్, కుమార్, తిరుపతి, నరేశ్, శ్రీనివాస్, ముఫాజిల్, భరత్, కవిత, రేణుక, మనీషా తదితరులు పాల్గొన్నారు.

మైలారం మల్లికార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపు

గన్నేరువరం, జనవరి 30: మైలారం మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. భక్తుల నుంచి కానుకల రూపంలో రూ. 1,82,592 ఆదాయం సమకూరినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వరాల పరశురాములు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ జంగిలి సాగర్‌పై రౌడీ షీట్

రాంనగర్, జనవరి 30: భూ ఆక్రమణ, బెదిరింపులకు పాల్పడడం, ఆస్తి నష్టం కలిగించిన ఘటనల్లో అరెస్టు అయిన కార్పొరేటర్ జంగిలి సాగర్‌పై మంగళవారం కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేశారు. భూ ఆక్రమణలకు సంబంధించి ఆయన డివిజన్ పరిధిలోని ఓ వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు జంగిలి సాగర్ నేరచరిత్ర పై దృష్టి సారించారు. తన డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను ఆక్రమించడం, నిర్మాణాలు చేసుకుంటున్న వారిని బెదిరించడం, అడిగినన్ని డబ్బులు ఇవ్వకపోతే బెదిరింపులకు గురి చేయడం, ఆయుధాలతో దాడి చేయడం వంటి ఘటనలపై కరీంనగర్ రూరల్, కొత్తపల్లి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో జంగిలి సాగర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా, దర్యాప్తు జరిపిన పోలీసులు మంగళవారం రౌడీషీట్ తెరిచారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

హౌసింగ్‌బోర్డుకాలనీ, జనవరి 30: కరీంనగర్‌లోని వారధి సొసైటీలో సెక్రటరీ ఆంజనేయులు అక్రమాలకు పాల్పడుతున్నట్లు న్యాయవాది ఏవీ రమణ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై విచారణ చేపట్టాలని కోరారు.

ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

రాంనగర్, జనవరి 30: ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రత దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా మంగళవారం కరీంనగర్‌లో ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ సర్వర్ మాట్లాడుతూ, స్పెషల్ డ్రైవ్‌లో నంబర్ ప్లేట్ లేని, ట్యాంపరింగ్ చేసిన, రిజిస్ట్రేషన్ పత్రాలు లేని వాహనాలను గుర్తించి వారికి ఈ చలానా ద్వారా జరిమానా విధించామన్నారు. అంతేకాకుండా వాటికి అప్పటికప్పుడు నంబరు ప్లేట్లు బిగించేలా చర్యలు చేపట్టామన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, సబ్ ఇన్‌స్పెక్టర్లు రాజు, సాగర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు పట్టుకున్న వాహనాలు

బీసీలకు ప్రాధాన్యమివ్వాలి

తెలంగాణచౌక్, జనవరి 30: పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు అన్ని పార్టీలు సముచిత స్థానం కల్పించి సీట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. బీసీ కులగణన చేపట్టాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

హుజూరాబాద్‌టౌన్, జనవరి30: హుజూరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయంలో బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఎస్ శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ సేవలను మరింత మెరుగుపరిచేందుకు ప్రయాణికులు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఇందుకోసం ఉదయం 10 నుంచి 11 గంటల్లోపు 9959225924 సెల్ నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.

ఎస్ఐకి సన్మానం

వీణవంక, జనవరి 30: వీణవంక ఎస్ఐ ఎస్ఐ వంశీకృష్ణను పద్మశాలీ సంఘం మండల జనరల్ సెక్రటరీ వడ్డెపల్లి రాజగోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. నాయకులు అడిగొప్పుల వెంకన్న, అడిగొప్పుల సంపత్, ఆడెపు రాజమల్లు, ఆడెపు రవి, ఉయ్యాల చంద్రమౌళి, చిందం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వాహనాలకు జైలు పెట్రోల్ బంక్‌లో డీజిల్

కార్పొరేషన్, జనవరి 30: కరీంనగర్ బల్దియాలో వివిధ పనులకు వినియోగిస్తున్న వాహనాలకు అవసరమైన డీజిల్ స్థానిక జైలు పెట్రోల్ బంక్‌లో అందించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ జైలు సూపరింటెండెంట్‌కు లేఖ రాశారు. ఇటీవల మున్సిపల్‌లో వాహనాల డీజిల్ వినియోగం విషయంలో ఆరోపణలు వచ్చాయి. కాగా, మేయర్ సునీల్ రావు డీజిల్ వినియోగంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా జైలు పెట్రోల్ బంక్‌కు మార్చాలని కమిషనర్‌కు సూచించడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. బల్దియాలో నడుస్తున్న 47 వాహనాలకు ప్రతిరోజూ డీజిల్ అందించాలని లేఖలో కోరారు.

నోట్‌బుక్స్ అందజేత

హుజూరాబాద్‌టౌన్, జనవరి30: హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధు రమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం తెనుగువాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు వితరణ చేశారు. ప్రధానోపాధ్యాయుడు చక్రధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

వీణవంక, జనవరి 30: వరిలో జింకులోపం, కాండం తొలిచే పురుగుల నివారణకు రైతులు తగిన చర్యలు చేపట్టాలని హుజూరాబాద్ డివిజన్ సహాయ సంచాలకులు జీ సునీత సూచించారు. మండలంలోని ఘన్ముక్ల, కిష్టంపేట, మల్లన్నపల్లి గ్రామాల్లో మంగళవారం వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జింకులోపం ఉన్న పొలాల్లో జింక్ సల్ఫేట్ లీటర్ నీటిలో రెండు గ్రాములు కలుపుకొని వారం వ్యవధిల